క్లుప్తంగా

నేడు గ్రామాల్లో గడప గడపకు

అడ్డతీగల: మండలంలోని మంగళవారం రెండు పంచాయతీల్లోని ఆరు గ్రామాల్లో రంప చోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. ఇందులో భాగంగా **ఉదయం 11 గంటల నుంచి దొరమామిడి పంచాయతీలోని** కొట్టంపాలెం, గొరయ్యపేట **గ్రామాల్లో** మధ్యాహ్నం 2.30 గంటల ను**ంచి వులిగోగుల** పాడు పంచాయతీలోని కొత్తూ**రుపాడు, వులి** గోగులపాడు, కొత్తూరుపాడు, **మాలయ్యపాక** లు గ్రామాల్లో గడప గడపకు **మన ప్రభుత్వం** కార్యక్రమంలో భాగంగా ఎమ్మె**ల్యే ఇంటింటికీ** వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తె**లుసుకోవడంతో** పాటు ప్రభుత్వం అమలుచేస్తు**న్న అభివృద్ధి,** సంక్షేమ పథకాల గురించి వి**వరిస్తారన్నారు.** మండలస్థాయి అధికారులంతా **ఈ కార్యక్ర** మంలో పాల్గొవాలన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంపీపీ



పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

గంగవరం: మండలంలోని పంద్రప్రోలు పంచాయతీలోని పోతందొరపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. జగనన్న విద్యా కానుకలు, అమ్మఒడి పథకాలపై అమలుపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు.

రగ్గుల పంపిణీ



వృద్ధులకు రగ్గులు పంపిణీ చేస్తున్న దాతలు

వీఆర్‌పురం: వైఎస్సార్‌సీపీ నాయకుడు మామిడి వెంకటరమణ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సోమవారం రేఖపల్లిలో వృద్ధులకు సోమవారం రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోదరుడు మామిడి రాజు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి వెంకటరమణఎనలేని కృషి చేశారన్నారు. సోదరుడు మామిడి వెంకటేశ్వరరావు, కుమారులు మామిడి బాలాజీ, మామిడి పుణ్యేశ్వర రావు, మామిడి గంగాధర్ ఇతర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

180 మందికి వైద్య పరీక్షలు



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

అనంతగిరి: మండల కేంద్రంలోని సచివాలయం వద్ద సోమవారం విజయనగరం జిల్లా తిరుమల మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలోని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారులు సాయిచంద్, మౌనిక తదితరులు శిబిరంలో 180 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పారు. ఎంపీహెచ్ఈవో నరసింగరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్‌షోపై విస్తృత ప్రచారం

గంగవరం : మండలంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు బుధవారం నిర్వహించనున్న రోడ్‌షోపై వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు.పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆయా పంచాయతీ గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. జగనన్న ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రజలకు వివరించేందుకు ఈ రోడ్‌షో నిర్వహిస్తున్నారని పార్టీ మండల ఇన్‌ఛార్ రఘునాథ్, కన్వీనర్ అప్పలరాజు తెలిపారు. ఈ నెల 24 ఉదయం 10 గంటలకు ఓజు బంద నుంచి రోడ్‌షో ప్రారంభమవుతుందని సాయంత్రం మొల్లేరులో ముగుస్తుందన్నారు. రోడ్‌షోలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



రాజేంద్రపాలెం ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



రంపచోడవరంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



వంతాల గ్రామంలో శోభాయాత్ర



పవనగిరి క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అంతా రామమయం

- గ్రామాల్లో మార్మోగిన రామనామ స్మరణ
- రామాలయాల్లో ప్రత్యేక పూజలు
- పోటెత్తిన భక్తులు
- విగ్రహాల ఊరేగింపు
- వాడవాడలా శోభాయాత్ర

కొయ్యూరు: అయోధ్యలోని భవ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో సోమవారం గిరిజన గ్రామాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రతి గ్రామం, గిరులు తరులు శ్రీరామ నామ స్మరణతో మార్మోగాయి. వేకువ జాము 3 గంటలకే నిద్ర లేచిన భక్తులు నగర సంకీర్తన చేస్తు రాముని పట్ల తమ భక్తి భావాన్ని చాటారు. రామాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచి శ్రీరామునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు చేపట్టారు. భారీ అన్నసమారాధన కార్యక్రమాలు జరిగాయి. గ్రామాల్లో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. ఇంటింటా రామనామ జపంతో పూజలు చేశారు. జై శ్రీరామ్ నామస్మరణతో గ్రామాలన్నీ మార్మోగాయి. మండలంలోని రాజేంద్రపాలెంలోని రామాలయంలో జరిగిన వేడుకలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో గల గ్రామాల్లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను ప్రతి గడపగడపకు సోమవారం జెసీఎస్ మండల ఇన్‌చార్జి ఎల్.కళ్యాణం, అర్చకులు అందజేశారు. జైశ్రీరామ్ జయ జయ శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భక్తులు జెండాలతో శోభాయాత్ర నిర్వహించారు. జి.మాడుగుల, నుర్మతి, కె.కోడాపల్లి, వంతాల, వంజరి, గెమ్మెలి తదితర ప్రాంతాల్లోని రామాలయాల్లో భజన కార్యక్రమాలు జరిగాయి.



వై.రామవరంలో అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ చేస్తున్న రామాలయ కమిటీ సభ్యులు

రంపచోడవరం: మండల కేంద్రంలోని కోదండరాముడి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. శోభాయాత్ర(బైక్ ర్యాలీ), ధర్మ ప్రచార సేవా భక్త మండలిభక్తులు పాదయాత్ర చేశారు. అయోధ్యలోని బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ లైవ్ కార్యక్రమాన్ని భారీ స్క్రీన్‌పై భక్తులు తిలకించే ఏర్పాట్లు చేశారు. శ్రీదేవిసప్లయ్ కంపెనీ, బాలు కేబుల్ నెట్ , భక్తుల ఆర్థిక సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు.

అడ్డతీగల: మండల కేంద్రంలో సాయి లలితా సత్సంగం సభ్యులు నగర సంకీర్తన నిర్వహించారు. పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య ఆధ్వర్యంలో సీతారామ ఆలయంలో స్వామి అమ్మవార్లకు , శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరుని ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజనలు చేశారు. శ్రీరాముని జీవిత చరిత్రను వివరించారు. భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ గావించారు.



చింతూరు ఆలయంలోని పూజలు చేస్తున్న భక్తులు

కూనవరం: మండలంలో తెల్లవారుజామునే శబరి, గోదావరి నదుల సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి పూజలు నిర్వహించారు. శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అష్టోత్తరాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పల్లకీలో ఊరేగించారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంతో పాటు కింద్ర, శరభవరం, సూరంపాలెం, కొండపల్లి, అమ్మిరేఖల, లాగరాయి, లబ్బర్తి, దూసరపాము, జడ్డంగి గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

వై.రామవరం: మండలంలోని గ్రామాల్లో అయోధ్య రాముని అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

గంగవరం: మండల కేంద్రంతో పాటు పాతగంగవరం తదితర ప్రాంతాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఇంటింటా దీపారాధన చేశారు. సీఐ రాంబాబు, ఎస్ఐ రామకృష్ణ భక్తులతో కలిసి ఆలయాల్లో పూజలు చేశారు. యువత శోభాయాత్ర చేపట్టారు.

వీఆర్ పురం: శ్రీరామగిరి కొండపై కొలువుదీరిన సుందర సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు సౌమిత్రి పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో శ్రీరామస్తోత్రం, పారాయణం, దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ రేవు బాలరాజు, ఎండోన్‌మెంట్ సిబ్బంది సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



రాజవొమ్మంగిలో సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు



వీఆర్ పురంలో శోభాయాత్ర చేస్తున్న భక్తులు



వీఆర్ పురం ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

చింతూరు: కోదండ రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు రాకేష్‌శర్మ, మహేష్‌శర్మ, నరేష్‌లు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో జైశ్రీరాం నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. వైస్ ఎంపీపీ సుధాకర్, రవిశంకర్, నాగేశ్వరరావు, భాస్కర్‌స్వామి, జోగేశ్వరరావు, సుబ్బయ్య, నర్సింహరావు, రామారావు పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు



అనంతగిరిలో విజేతలకు ట్రోఫీలను అందిస్తున్న ఎంపీపీ శెట్టినీలవేణి, ఎంపీడీవో శ్రీహర్షిత్



డివిజన్‌స్థాయికి ఎంపికైన జడేరు క్రికెట్ టీమ్

అనంతగిరి: మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు సోమవారంతో ముగిశాయి. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఎంపీడీవో శ్రీహర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయిలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు ఘనంగా ముగిశాయి. క్రికెట్ పోటీలో జడేరు టీమ్, మహిళల కబడ్డీ పోటీలో గంగవరం టీమ్, బాలుర విభాగంలో నెల్లిపూడి, వాలీబాల్‌లో కొత్తాడ, బ్యాడ్మింటన్ పోటీలో గంగవరం టీమ్‌లు విజేతలుగా నిలిచినట్టు ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. మండల స్థాయిలో విజేతలను రంపచోడవరంలో జరగనున్న డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటాయని ఆయన చెప్పారు. ఆడుదాం ఆంధ్రా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన, సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులందరికీ ఎంపీడీవో శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం సభకు తరలిరండి



జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం

హుకుంపేట: విశాఖలో ఈనెల 27న నిర్వహించనున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహాసభకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం కోరారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. కొట్నాపల్లిలో మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు కొర్ర కాసులమ్మ, కొంతిలి సర్పంచ్ రేగం రమేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. 27న చేపట్టనున్న సీఎం మహా సభకు నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నేత పాంగి చిన్నారావు, మాజీ ఎంపిటీసీ భూర్జ సుందరరావు, మాజి సర్పంచ్‌లు ప్రకాశరావు, గొల్లోరి ప్రసాద్, నాయకులు వెంకటేశ్వరరావు, మత్యరాజు, మోహన్‌రావు, రవిశంకర్, అప్పన్న, కొండబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎంపీడీవో బాపన్నదొర

అడ్డతీగల: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొడ్డపాటి రాఘవ అధ్యక్షతన ఎంపీడీవో కె.బాపన్నదొర ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో తాగునీటి, లోఓల్టేటి సమస్యలపై ధాన్యంపాలెం ఎంపీటీసీ సభ్యురాలు కురసం అమ్మాజీ ఇతర సభ్యులు ప్రస్తావించారు. దీనిపై ఎంపీపీ రాఘవ, ఎంపీడీవో బాపన్నదొర మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.జెడ్పీటీసీ మద్దాల వీర్రాజు, తహసీల్దార్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సిద్ధం



దుంబ్రిగుడలో బీఎల్‌వోలకు ఓటరు లిస్టును అందజేస్తున్న తహసీల్దార్ నాగమ్మ



హుకుంపేటలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజ్యలక్ష్మి



గిన్నెలకోటలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, ఓటర్లు



అనంతగిరిలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమైన తహసీల్దార్ రాంబాయి

దుంబ్రిగుడ: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నూతన ఓటర్ల జాబితా విడుదల చేశారు. ఇందులో భాగంగా మండలాల్లో అధికారులు సమావేశాలు నిర్వహించి, బీఎల్‌వోలకు సూచనలిచ్చారు. దుంబ్రిగుడలో తహసీల్దార్ నాగమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం 37881కి ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. కామరాజు, ఆర్ఐలు హరి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం 45,063 మంది ఓటర్లు ఉన్నట్టు చెప్పారు.

పెదబయలు: మండలంలోని 39,808 మంది ఓటర్లు ఉన్నట్టు తహసీల్దార్ టి.చిరంజీవి చెప్పారు.

అనంతగిరి: మండలంలోని 36,918 మంది ఓటర్లు ఉన్నట్టు తహసీల్దార్ రాంబాయిచెప్పారు.

ముంచంగిపుట్టు: మండలంలోని 37,719 మంది ఓటర్లు ఉన్నట్టు తహసీల్దార్ నర్సమ్మచెప్పారు.

రాజవొమ్మంగి: మండలంలో 31,803 మంది ఓటర్లు ఉన్నట్టు తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి చెప్పారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



టేకుబాకలో సంక్షేమ పథకాల బ్రోచర్లను గ్రామస్తులకు అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

కూనవరం: రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా, కుల మతాలకు తావివ్వకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. వెంకటాయపాలెం సచివాలయం టేకుబాక గ్రామంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ చేకూర్చిన లబ్ధిని వివరించారు. వెంకటాయపాలెం సచివాలయం పరిధిలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ఈ నాలుగున్నరేళ్లలో 6,207 కుటుంబాలు రూ.4.29 కోట్లు లబ్ధిపొందారని చెప్పారు. టేకుబాక పంచాయతీలో 1017 మంది కి వివిధ పథకాల కింద రూ. 75.07 లక్షలు లబ్ధి పొందారన్నారు. నర్సింగపేట నుంచి టేకుబాక గ్రామం వరకు మెటల్ రోడ్డు మంజూరు చేశామని, జలజీవన్ మిషన్ క్రింద ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేశామన్నారు. సంక్షేమ పథకాల బ్రోచర్లు గ్రామస్తులకు అందజేశారు. వృద్ధులు, వికలాంగులతో మాట్లాడి రూ. 3000 పింఛన్ పథకం అందుతుందా అని అడిగారు. అందుతుందని చెప్పగా ఈ డబ్బులు ఎవరిస్తున్నారో తెలుసా అని ఎమ్మెల్యే ప్రశ్నించగా.. సీఎం జగన్ ఇస్తున్నారంటూ ఆయా లబ్దిదారులు బదులు ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలో పేదోళ్లకు పింఛన్ రావాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సు చేయాలని, వారికి ఒకనెల, రెండునెళ్ల పింఛన్ డబ్బులు ఇస్తేనే పింఛన్ మంజూరయ్యే పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్ జగన్ మోహ న్ రెడ్డి పాలనలో వలంటీర్ల ద్వారా నేరుగా లబ్దిదారుల ఇంటివద్దకు పింఛన్ చేరుతుందన్నారు. ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి, ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, మేరుకులం, ఆరెకటిక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు దీకొండ గంగాధర్, అరవ వెంకట్రామారావు, సర్పంచ్‌లు సున్నం అభిరామ్, కారం పార్వతి, నూపా వెంకన్నబాబు, ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్, మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జా బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు కరకలక్ష్మి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇంటి పూర్ణానందం, భరతమూర్తి, దివాకర్, పాపారావు, పూర్ణ, వెంకట్రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు



అరకు సంతబయలులో అక్రమ కట్టడాలపై నోటీసు అందిస్తున్న పంచాయతీ కార్యదర్శి వల్లిబాయ్

దుంబ్రిగుడ: మండలంలోని అరకు సంతబయలు గ్రామంలో అనధికారికంగా చేపడుతున్న అక్రమ నిర్మాణంపై సమాచారం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి షేక్ వల్లిభాయ్ సోమవారం నోటీసులు అందజేశారు. ఈ విషయంపై తహసీల్దార్, ఎంపీడీవోకు సమాచారం అందిస్తున్నామన్నారు. వెంటనే నిర్మాణం నిలుపుదల చేయాలని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామన్నారు. అరకు పంచాయతీ కార్యదర్శి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం



బచింతలో గ్రామస్తులతో విశ్వేశ్వరరాజు, జెడ్పీటీసీ నూకరాజు , మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రాజులమ్మ

కొయ్యూరు: మండలంలో డౌనూరు, చిట్టింపాడు పంచాయతీల్లో బచింత, గుమ్మడివానిపాలెం, ముల్లుమెట్ట, రొబ్బసింగి, . ధర్మవరం, గోపవరం గ్రామాల్లో పాడేరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు సోమవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి అందరివాడిగా నిలిచిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని త్వరలో జరిగే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలన్నారు.పెత్తందారులకు పేదలకు మధ్య జరిగే ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవిగా భావించాలని కోరారు. గిరిజనుల పక్షపాతిగా సీఎం జగనన్న నిలిచారన్నారు. వేలాది మంది గిరిజనులకు ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు అందజేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. విపక్షాలు చేస్తున్న తుప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. రానున్న రోజుల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. జెడ్పీటీసీ వారా నూకరాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, డౌనూరు సర్పంచ్ పాట్టిక భవానీ, బూత్ కన్వీనర్ పాట్టిక పోతురాజు, ఏఎంసీ డైరెక్టర్ అచ్యుత్, వైస్ సర్పంచ్ రాజుబాబు, మాజీ సర్పంచ్ దేవుడమ్మ, మూర్తి, గాంధీ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

గంగవరం : వాహనచోదకులు తమ వాహనాలకు సంబంధించిన రికార్డులు అన్నీ సక్రమంగా ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అడ్డతీగల సీఐ వై.రాంబాబు హెచ్చరించారు. ఆయన సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేని నిషేధిత వస్తువులు రవాణా చేయవద్దని ఆటో డ్రైవర్లకు సూచించారు. ద్విచక్రవాహనచోదకులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎంపీడీవోగా యాదగిరేశ్వరరావు



వై.రామవరం: వై.రామవరం నూతన ఎంపీడీవోగా సోమవారం ఎల్.యాదగిరేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఆయన రాజఒమ్మంగి నుంచి డిప్యుటీషన్‌పై వై.రామవరం ఎంపీడీవో జాయిన్ అయ్యారు. అనంతరం వెలుగు, ఉపాధి హామీ, కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ సమష్టిగా పనిచేసి, మండల అభివృద్ధిని సాధిద్దామన్నారు. విధులు పారదర్శకతతో నిర్వహించాలని సిబ్బందిని కోరారు.

జీనబాడులో గ్రామసభ

అనంతగిరి: మండలంలోని జీనబాడు సచివాలయంలోని సోమవారం తహసీల్దార్ రాంబాయి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద గంగవరం గ్రామంలో గల గిరిజనేతరుల అధీనంలో ఉన్న 378 ఎకరాల భూములకు సంబంధించి హైకోర్టులోని తీర్పు గిరిజనులకు అనుకూలంగా రావడంతో దానిని అమలుచేస్తూ, కలెక్టర్, ఐటీడీఏ పీవో ఆదేశాలతో గ్రామ సభను ఏర్పాటు చేశామన్నారు. భూములులేని నిరుపేద గిరిజనులు గుర్తించి, భూములు అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటివరకు సుమారు 70 వరకు భూములు లేనట్లుగా గుర్తించినట్లుగా తెలిపారు.